**Eenadu**

# ఎయిర్‌మెన్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్: భారత వైమానిక దళంలో ఎయిర్‌మెన్ ఉద్యోగాలకు అర్హులైన నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కమిషనర్ నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు www.airmenselection.gov.in వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పేరు నమోదు తర్వాత దరఖాస్తు ప్రింటవుట్‌కు నిర్ణీత ధ్రువపత్రాలను జతపరిచి అక్టోబరు 13నాటికి చేరేలా పోస్టులో పంపాలని తెలిపారు. దరఖాస్తుదారులకు ఇంటర్ ఎంపీసీలో 50శాతం మార్కులుండాలి. 1997 జులై 7- 2000 డిసెంబరు 20 మధ్య జన్మించినవారు అర్హులు. వచ్చే ఫిబ్రవరిలో అర్హత పరీక్ష నిర్వహిస్తారని కమిషనర్ తెలిపారు.